# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 11 మే 2023

## విద్యుత్ శాఖ ఈఈగా మునిచంద్ర బాధ్యతలు స్వీకరణ

పీలేరు, మే 10 ప్రభాతవార్త:



విద్యుత్‌శాఖ ఎగ్జిగూటివ్ ఇంజినీర్‌గా ఎం.మునిచంద్ర బుధ వారం పదవి బాధ్యతలు స్వీకరిం చారు. ఆయన తిరుపతి కార్పోరేట్ కార్యాలయం నుంచి బదిలీపై పీలేరుకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఈఈ సురేష్‌కుమార్ కార్పోరేట్ కార్యాలయంకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఈఈ మునిచంద్ర మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారంకు ప్రాధాన్యత ఇస్తానని వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తా నన్నారు. ఈఈగా బాధ్యతలు స్వీకరించిన మునిచంద్రను యూనియన్ నాయ కులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందిస్తాం

### ఎమ్మెల్యే చింతలరామచంద్రారెడ్డి

కేవి.పల్లె, మే 10 ప్రభాతవార్త:



ప్రభుత్వ పథకాలు ప్రజలకు పారదర్శకంగా అమలుచేస్తామని పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గర్నిమిట్ట పంచాయ తీ కొత్తపల్లె అంబేద్కర్ కాలనీ, అంబువారిపల్లె, కొండారెడ్డిగారిపల్లె, కిచ్చిలివారిపల్లె, మల్లారపువారిపల్లె, తిమ్మా నాయునిగడ్డ, గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు ఎవరెవరికి ఎంతెంత అందుతున్నాయో వివరించారు. ప్రజలు ప్రభుత్వానికి అండ గా నిలిచి జగనన్నకు మరోసారి సీఎంగా చూడాలంటే మీ ఆశీర్వాదాలు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, జడ్పీ టీసీ గజ్జల శ్రుతి, సర్పంచి రమణమ్మ, మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, తహశీల్దారు నరసింహులు, ఎంపీడీఓ లతీఫ్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి సిగ్మతుల్లా, నాయకులు సీకే యర్రమరెడ్డి, సతీష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యల్లయ్య, చిన్నయర్రమరెడ్డి, రవీంద్రనాథరెడ్డి, సహదేవరెడ్డి, జయచంద్రారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

# దయనీయమైన రహదారి

### నడవాలంటేనే నరకయాతన పడుతున్న ప్రజలు - రోడ్డుకు మధ్యలో కుంగిపోయిన డ్రైనేజీ కాలువ

### ఇక్కట్లు పడుతున్న వాహనదారులు - పాలకులు ఉన్నా లేనట్లే..!

### పేరుకే వైసీపీకి అడ్డా.. ప్రజల ఆగ్రహానికి గురి - ప్రజా ప్రతినిధుల తీరుపై ప్రజలు ఆగ్రహం

### కొన్ని వార్డులకే నిధులు... గడప గడప కొన్ని వార్డులకే పరిమితం

బద్వేలు, మే 10 ప్రభాతవార్త :

మున్సిపాలిటీలోని 1, 35 వార్డులకు అనుసంధానమైన కోట వీధి, మిద్దెలవారిపాలెం, గూడెం, రఘునాధపురం వెళ్ళే రహదారి దయనీయంగా మారింది. ఎంతో పేరుగాంచిన పాత బద్వేలుకు రహదారి దయనీయంగా ఉండడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి గుండా రోజుకు వేలాది మంది ప్రజలు, వందలాది వాహనాలు తిరుగుతున్నా పాలకులు గానీ, అధికారులు గానీ పట్టించుకోక పోవడం దురదృష్టకరం. మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరైన రూ.130 కోట్ల నిధులలో ఈ రహదారికి నిధులు వెచ్చించాలని చూసినా మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ రోజు రహదారి దయనీయంగా మారింది. గతంలో పోరుమామిళ్ళ రోడ్‌లోని మసీదు వద్ద నుండి గూడెం, ఎత్తిరాజుపల్లె మీదుగా నక్కలగండి వరకు టిబి రోడ్డు వేసినా ఆ రహదారి పూర్తిగా దెబ్బతిన్నది. కానీ ఈ రహదారి మున్సిపాలిటీ పరిధిలో ఉండడంతో రూ.130 కోట్లు నిధుల ద్వారా రహదారి వేయాలని నిర్ణయించినప్పటికీ కాంట్రాక్టర్ ముందుకొచ్చినా మున్సిపాలిటీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారుల సమన్వయ లోపంతో ఇరువురి మధ్య ఉన్న వ్యత్యాసాలతో ఈ రోజు వేలాది మంది నడిచే రహదారికి మోక్షం లేకుండా పోయింది. ఇదిలా ఉంటే చినుకుపడితే బురదమయంగా మారే ఈ రహదారిలో నడవడమే కష్టతరంగా మారితే ఇక వాహనదారులకు పండగే పండగ. ఎంతో మంది వాహనదారులు కింద పడి దెబ్బతిన్న సంఘటనలు లేకపోలేదు. ఇంత జరుగుతున్నా మున్సిపాలిటీ అధికారులు మాత్రం ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తుంటారు. కాంట్రాక్టర్ తన సొంత డబ్బుతో వేస్తానని ఆ ప్రాంతానికి చెందిన కొంత మంది నాయకులు ముందుకొచ్చి సహకరిస్తాం, బిల్లులు తరువాత చెల్లించాలని అన్నా కూడా ఆర్ అండ్ బి అధికారులు సహకరించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆర్ అండ్ బి అధికారులు రోడ్లు వేయాలంటే నిధులు లేవంటారు? రహదారి వేసే మున్సిపాలిటీ వారికి అనుమతి ఇవ్వరు. వారి నిర్లక్ష్యంతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇదిలా ఉంటే ఈ ప్రాంతం వైసీపీకి అడ్డాగా ఉన్నప్పటికీ పట్టించుకునే నాధుడే లేరు. నాయకులు ఉన్నా అధికారులను అజమాయిషీ చేసి రోడ్లు వేయించుకోలేని దుస్థితిలో ఉన్నారు. రోడ్లు వేసేందుకు కూడా అధికారులను బ్రతిమలాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. హుకూం జారీ చేయాల్సిన ప్రజా ప్రతినిధులే అధికారులను వేడుకుంటున్న తీరును చూస్తుంటే ప్రజలు మండి పడుతున్నారు. ఇటు అధికారులు, అటు ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి వార్డు ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నారు. దీనికి తోడు గడప గడపకు కార్యక్రమం పెడితే మాత్రం ప్రజలు నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి రహదారి పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ప్రజల కష్టాలను తెలుసుకొని రహదారి వేయాలని కోరుతున్నారు. అంతే కాకుండా వైసీపీకి అడ్డాగా ఉన్న కోటవీధి, మిద్దెరవారిపాలెం ప్రజలు నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓట్లు వేసింది ఇందుకేనా? ఇంటి పన్ను, నీటి పన్నులు ముక్కు పిండి వసూలు చేస్తారు, మకు ఎందుకు రోడ్డు వేయరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గానీ, నాయకులు గానీ ఆ వీధులలోకి వెళితే మాత్రం అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికైనా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంతంలో రహదారిని నిర్మించాలని కోరుతున్నారు.



రోడ్డుకు అడ్డంగా కుంగిపోయిన డ్రైనేజీ కాలువ, దయనీయంగా ఉన్న రహదారి.

# ప్రజల సుఖసంతోషాలే ధ్యేయంగా జగనన్న పాలన

### - సంక్షేమ పథకాలతోనే పేదల అభ్యున్నతి..

### - పందిళ్లపల్లెలో గడప గడపకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, మే 10, ప్రభాతవార్త:

ప్రజల సుఖ సంతోషాలతో ధ్యేయంగా జగనన్న పాలన సాగుతోందని వైఎస్ఆర్ సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె మండలం పందిళ్లపల్లె గ్రామ సచివాలయం పరిధిలోని సోమలవాండ్లపల్లె, రాచపల్లె హరిజనవాడ, తాటిమాకుపల్లె, బాలేవాండ్లపల్లె, కుప్పంవాండ్లపల్లె, కొర్లకుంటవాండ్లపల్లెలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు. శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటా పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలపై ఆరా తీశారు. గడప గడపకకు శ్రీకాంత్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలతోనే పేదల అభ్యున్నతి జరుగుతోందన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్నారు.

**ప్రభుత్వ సహకారం.. అమూల్ రాకతో పాలకు మంచి ధర..**

జగనన్న పాల వెల్లువ ద్వారా పాడి రైతుకు భద్రత, ఆర్థిక భరోసా లభిస్తోందంటూ ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు డెయిరీల అడ్డగోలు దోపిడీకి కళ్లెం పడిందని, ఇది వరకు పాలల్లో వెన్న శాతమెంతో, సాలిడ్ నాట్‌ఫ్యాట్ శాతమెంతో రైతులకు తెలిసేది కాదని రైతులు తెలిపారు. పాలకకేంద్రంలో ఎంత చెబితే అంత ఆ లెక్కలే పుస్తకాల్లో రాసుకొని 15 రోజులకో, నెలకో డబ్బులు ఇచ్చేవారని, ఎక్కువ పాలు పోసే వారికి ఒక ధర, తక్కువ పాలు పోసే వారికి మరో ధర.. సీజన్‌లో ఓ ధర, ఆన్ సీజన్‌లో మరో ధర చెల్లిస్తూ అందినకాడికి దోచుకునే వారన్నారు. అమూల్ రాకతో పాలకు మంచి ధర అందుతోందని పాడి రైతులు సంతోషంగా ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షుడు సమర సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపటీసీ ఉదయగిరి ఎల్లమ్మ, సర్పంచ్ పసుపుల సుబ్బమ్మ (మహేంద్రబాబు), తహసీల్దార్ నరసింహులు, ఈవోపీఆర్డీ పట్నాయక్, ఉద్యానశాఖాధికారి నాగమణి, ఎంఈవో చక్రే నాయక్, హౌసింగ్ ఏఈ జనార్ధన్, సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వెలిగల్లు ప్రాజెక్టు నీళ్ళు ఏటిపాలు

### - నాలుగేళ్లగా కాలవలలో పూడిక తీయలేని వైసిపి ప్రభుత్వం

### - మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి

గాలివీడు, మే 10ప్రభాతవార్త:

పూర్వపు లక్కిరెడ్డిపల్లి ప్రస్తుత రాయచోటి నియోజకవర్గం రైతుల వరప్రసాదని వెలిగల్లు ప్రాజెక్టులో నిండుకుండలా నీళ్లు ఉన్న కుడి, ఎడమ కాలువలకు నీళ్లు వెళ్లలేని పరిస్థితుల వల్ల ప్రాజెక్టులో ఉన్న నీళ్లన్ని ఏటిపాలవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, రాయచోటి నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన గోరంచెరువు పంచాయతీలో బాదుడే బాదుడు, ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ట ప్రనాంత రైతులను ఆదుకోవడానికి దివంగత మాజీ మంత్రి ఆర్. రాజగోపాల్‌రెడ్డి ఎంతో శ్రమించి ప్రాజెక్టుకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఆయన కలల సహకారం మేరకు ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టం ఉన్న కాలువలలో నీళ్లు పారించలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉండటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం కుడి, ఎడమ కాలువలోని ఊడిక తీయకపోవడంతో ప్రాజెక్టు నీళ్లన్ని ఏటిపాలు కావడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా వరుసగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుతుండడంతో ప్రస్తుత శాసనసభ్యుడు గేట్లను ఎత్తి నీటిని ఏటికి విడుదల చేయడంతో ఉన్నంత ధ్యాస కాలువల మరమ్మతులపై లేకపోవడం దారుణమన్నారు. అనంతరం ఆయన ప్రభుత్వ వ్యతిరేక విధానాలను, అసమర్థ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ సత్యరెడ్డి, మాజీ ఎంపిటిసి రెడ్డిప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మహమ్మద్ రియాజ్, చిన్నపరెడ్డి, రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు మందపాటి రవీంద్రబాబు, టిడిపి నాయకులు నాగిరెడ్డి, వీరరాఘవులు, మీటే నాయక్, జక్రియ బాషా తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులపై పోలీసుల దాడులు

### - ముగ్గురు బుకీలు అరెస్ట్ - రూ.41వేలు నగదు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం

### - క్రికెట్ బెట్టింగ్, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు

### - విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఎండీ షరీఫ్

కడప క్రైం, మే 10, ప్రభాతవార్త:

కడప నగర పరిధిలోని సి.కె.దిన్నె పోలీసు స్టేషన్ పరిధిలోని ఇప్పపెంట పంచాయతీలోని బోడెద్దులపల్లి సమీపంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నిర్వాహకులపై సీకె దిన్నె పోలీసులు దాడులు నిర్వహించారు. ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో రూరల్ సీఐ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో సి.కె.దిన్నె ఎస్సై అరుణ్‌రెడ్డి, వారి సిబ్బంది మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఆన్‌లైన్ బుకింగ్‌కు పాల్పడుతున్న బోడెద్దులపల్లె గ్రామానికి చెందిన షేక్ హాకీంసాబ్, జాకీర్‌హుసేన్, లారీ మాబాషా అనే ముగ్గురు నిర్వాహకులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.41వేలు నగదు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు కడప డీఎస్పీ షరీఫ్ తెలిపారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల సందర్భంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య మ్యాచ్ సమయంలో వీరు ముగ్గురుతో పాటు మరికొంత మంది ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో సీఐ, వారి సిబ్బంది దాడులు నిర్వహించారన్నారు. పోలీసులను చూసి బెట్టింగ్ ఆడుతున్న వారు పారిపోగా అందులో హాకీంసాబ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా కొత్తపల్లెకు చెందిన హర్ష అనే బుకీ పారిపోవడం జరిగిందన్నారు. అయితే పోలీసుల విచారణలో విస్తుపోయే వాస్తవాలు తెలిశాయన్నారు. బోడెద్దులపల్లె గ్రామానికి చెందిన హీరాఫిరా, యాసీన్, షేక్ షఫీ అనే ముగ్గురు ఆన్‌లైన్ ద్వారా ఈ ఐపీఎల్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి యాసీన్, హీరాఫీరా, షఫీ ముగ్గురు ప్రధాన బుకీలుగా ఉంటూ ఆర్కే బావ్, స్ప్రింటర్స్ మహదేవ్ బుక్ అనే యాప్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో బెట్టింగ్ నిర్వహిస్తూ జాకీర్ హుసేన్, లారీబాషా, ఇర్ఫాన్, షేక్ హాకీంల ద్వారా డబ్బులు వసూలు చేస్తూ బెట్టింగ్ యథేచ్ఛగా నిర్వహిస్తుండేవారు. అయితే మరో ఇద్దరిని త్వరలోనే అరెస్టు చేస్తామని కువైట్‌లో ఉన్న హీరాపీరా, యాసీం, షఫీలను కూడా త్వరలో అరెస్టు చేయడంతో పాటు వారికి లుకౌట్ నోటీసులు జారీ చేసి వారి బ్యాంక్ ఖాతాలు కూడా సీజ్ చేస్తామన్నారు. ఈ అసాంఘిక కార్యకలాపాలైన బెట్టింగ్, మట్కా, జూదం తదితర వాటిని ప్రజలు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇలాంటి వాటిపై గట్టి నిఘా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

మదనపల్లెక్రైం, మే 10 ప్రభాతవార్త :



రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ కొట్టుకోవడంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన గుర్రం కొండ మండలంలో బుధవారం సాయంత్రం జరిగిం ది. మదనపల్లె రూరల్ బసినికొండ పంచాయితీ అగ్గిపెట్టికాలనీకి చెందిన ఆనంద్(27) ఏంబిఏ పూర్తి చేసి బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. గుర్రంకొండలో ఉన్న బంధువుల ఇంటికి ద్విచక్రవాహనంలో వెళ్ళాడు. తిరిగి మదనపల్లెకు వస్తుండగా గుర్రంకొండ టమోటా మార్కెట్ సమీపంలో ఎదురుగా మరో ద్విచక్రవాహనం రావడంతో రెండుఢీ కొన్నాయి. ప్రమాదంలో ఆనంద్‌తో పాటు పట్టణానికి చెందిన తరుణ్ కుమార్‌రెడ్డి (29)సందీప్(15)లు ఆయపడ్డారు. ఈ ప్రమాదంలో గాయపడిన ముగ్గురిని 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన తరణ్‌కుమార్ రెడ్డిని తిరుపతికి రెఫర్ చేశారు. ఆనంద్ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం మార్చ్యురికి తరలించారు. గుర్రంకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆర్థిక ప్రగతిలో భాగస్వాములు కావాలి

### జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్



కడప, మే 10, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా సేవలందిస్తూ.. జిల్లా ఆర్థిక ప్రగతిలో భాగస్వాములు కావాలని జేసీ జి.గణేష్ కుమార్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో జేసీ గణేష్ కుమార్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జేసీ సమీక్షించారు. జిల్లాలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను 2022 డిసెంబర్ 31వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.10,682.72 కోట్లకు గాను.. రూ.16,075.44 కోట్ల రుణాలు మంజూరు చేసి 150.48% ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. పంట రుణాలకు సంబంధించి రూ.4,541.81 కోట్ల లక్ష్యానికి గాను.. రూ.4974.47 కోట్ల రుణాలను అందజేసి 109.53% ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు మొత్తం రూ. 1,598.03 కోట్ల రుణ లక్ష్యం కాగా రూ.4407.70 కోట్ల రుణాలను మంజూరు చేసి 275.82% ఆర్థిక ప్రగతిని సాధించిందన్నారు. మొత్తం వ్యవసాయ రంగానికి సంబంధించి రూ.6,139.84 కోట్ల లక్ష్యం కాగా రూ.9382.17 కోట్ల రుణాలు అందజేసి 152.81% పురోగతి సాధించామన్నారు. ఎస్.ఎం.ఈ. సెక్టార్ కు సంబంధించి రూ.1,752.21 కోట్ల లక్ష్యం కాగా రూ.2097.74 కోట్ల రుణాలు అందజేసి 119.72 % ప్రగతి సాధించామన్నారు. ఇతర ప్రాధాన్యతా రంగాలకు సంబంధించి రూ.186.75 కోట్ల రుణ లక్ష్యం కాగా రూ.458.31 కోట్ల రుణాలు అందజేసి 245.41 ప్రగతి సాధించామన్నారు. మొత్తం ప్రాధాన్యత రంగాలకు గాను రూ.8,078.90 కోట్లు లక్ష్యం కాగా.. రూ.11,938.22 కోట్లు రుణాలు మంజూరు చేసి.. 147.77 ప్రగతి సాధించినట్లు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకూ మన ప్రభుత్వం

### - ఎమ్మెల్యే డా॥ సుధ



బద్వేలు అర్బన్, మే 10 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం కోసమే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టడం జరిగిందని ఎమ్మెల్యే డా॥ సుధ, కన్వీనర్ యద్దారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరకొట్టాలు పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టి వార్డులోని ప్రజా సమస్యలను ఎమ్మెల్యే డా॥ సుధ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రతి గడప వద్దకే సచివాలయ వ్యవస్థ ద్వారా పింఛన్, రేషన్ అందించడమే కాకుండా వాలంటీర్ల ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, వార్డులో ప్రజలు ప్రభుత్వ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కూడా మరో సారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని వారు ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పంగా చెన్నకృష్ణా రెడ్డి, చరణ్, మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకటకృష్ణారెడ్డి, సచివాలయ స్థాయి అధికారులు, వాలంటీర్లు, పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమించిన భూమిని పరిశీలించిన తహసీల్దార్

### - హెచ్చరిక బోర్డు ఏర్పాటు




పెండ్లిమర్రి, మే 10, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఆర్డీవో ధర్మారెడ్డి ఆదేశాల మేరకు తహసీల్దారు ఉదయ్‌బాస్కర్‌రాజు బుధవారం పెండ్లిమర్రి మండలం రెవెన్యూ గ్రామ పొలం, సర్వే నెంబర్‌లో 1351-2ఏలో 2 ఎకరాల 42 సెంట్లు ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముస్లిం మైనార్టీల స్థలాన్ని ఆక్రమించారని స్పందనలో ఫిర్యాదు చేయడం తో పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సర్వే నెంబరులోని భూమి ప్రభుత్వానికి సంబంధించినదని ఎవరూ ఇందులోకి ప్రవేశించినా ఆక్రమించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ భూమిని సోగలపల్లె గ్రామ స్మశాన వాటికకు కేటాయించడం జరిగిందని తెలిపారు.

## ఓటర్ల జాబితా తయారీలో జాగ్రత్తలు తప్పనిసరి

### తహశిల్దారు మురళీకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న తహశిల్దారు మురళీకృష్ణ

చిట్వేలి, మే 10 ప్రభాతవార్త

ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులను జాగ్రత్తగా నిర్వహించాలని తహశిల్దారు మురళీకృష్ణ సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం విఆర్ఒలు, బిఎల్ఒలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశిల్దారు మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి అధికారి 6 రికార్డులను పరిశీలించాల్సి ఉంటుందన్నారు. గ్రామం నుంచి వెళ్లిపోయిన, మరణించిన వారి పేర్లను జాబితాల ఉంచి తొలగించాలని సూచించారు. ఓటర్ల జాబితాలు నిర్వహించడంలో రాజకీయ ఒత్తిళ్లకు లొంగవద్దన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులపై రైతులు, గ్రామ ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇకపై ఫిర్యాదులు వచ్చినవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంత్ సమేత విగ్రహ ప్రతిష్ఠ

వార్త IV వ పేజీలో

## పాడి పరిశ్రమ అభివృద్ధికి జగన్ ప్రభుత్వం ప్రోత్సాహం

### - పాలడెయిరీ ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

వార్త IV వ పేజీలో

## కలికిరా.. మాకొద్దు బాబోయ్

– కలికిరిలో భర్తీ కాని ఎస్సై పోస్టు

– పర్యవేక్షణ లేక పెరుగుతున్న చోరీలు

కలికిరి, మే 10, ప్రభాతవార్త:

కలిరిలో ఎస్సై పోస్టు భర్తీ కాకపోవడంతో అధికారుల పర్యవేక్షణ లేక రోజు రోజుకు ద్విచక్ర వాహన చోరీలు, వాహన చోరీలు పెరిగిపోతు న్నాయి. దీంతో పాటు సమస్యలపై పోలీసు స్టేషన్‌కు వచ్చిన బాధితులకు న్యాయం జరగక పోలీసు స్టేషన్ చుట్టూ ప్రదక్షిణలు చేసి చివరకు జిల్లా స్థాయి అధికారుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. కలికిరి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై లోకేష్‌రెడ్డిని మదనపల్లెకు బదిలీ చేశారు. కానీ కలికిరికి నూతన ఎస్సైని నియమించలేదు. దాంతో పాటు గత 2 నెలలప్పుడే వాల్మీకిపురం సీఐ బి.ఎన్. సురేష్‌ను వీఆర్‌కు పంపడం జరిగింది. అప్పటి నుంచి సీఐ పోస్టు కూడా భర్తీకి నోచుకోలేదు. కలికిరి మండలంలో సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, సైనిక్ స్కూల్, జేఎన్‌టీయూ కళాశాల కళాశాలలు ఉండడంతో నిత్యం ఏదో ఒక సంఘ టనలు జరుగుతూనే ఉన్నాయి. ఇంత పెద్ద కలికిరి మండలంలో ఎస్సై పోస్టు నియామకం జరగక పోవడం చర్చనీయాంశంగా మారింది. కలికిరిలో రాజ కీయ ఒత్తిళ్లు అధికంగా ఉంటాయని అందులో త్వరలో ఎన్నికలు జరగనుండ డంతో రాజకీయ ఒత్తిళ్లకు గురికావాల్సి వస్తుందని అధికారులు కలికిరికి రావడా నికి ఎవరూ మొగ్గు చూపడం లేదని ప్రచారం మండలంలో జరుగుతోంది. రాత్రివేళ ల్లో గస్తీలు కూడా నామమాత్రంగా ఉండడంతో చోరీలు, ఘర్షణలు, ప్రమాదాలు అధిక మయ్యాయి. ఇకనైనా జిల్లా పోలీస్ బాస్ స్పందించి వాల్మీకి పురానికి సీఐని, కలికిరి ఎస్సైని నియమించి శాంతిభద్రతలకు విఘాతం కలకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు పోలీస్ బాస్‌ను కోరుతున్నారు.

## వైభవంగా పగడాలపల్లె గంగమ్మ తిరునాళ్ల

పెండ్లిమర్రి, మే 10, ప్రభాతవార్త:



మండలంలోని పగడాల పల్లె సమీపంలో వెలసిన గంగమ్మ అమ్మవారి తిరు నాళ్ల బుధవారం వైభంగా జరిగింది. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వ హించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. ఆలయ సమీ పంలో బండలాగుడు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన ఎద్దుల యజ మానులకు బహుమతులు ప్రదానం చేశారు. ఆలయ సమీపంలో ఆటల పాటలతో భక్తులను భజన బృందం ఆకట్టుకుంది.

## అర్హులందరికి నవరత్న పథకాలు

గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, మే 10 ప్రభాతవార్త :



అర్హులందరికి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నవరత్న పథకాలు అందజేయ డం జరుగుతుందని ఎమ్మెల్యే నవాజ్ బాషా తెలిపారు. బుధవారం నీరుగట్టు వారి పల్లె లోని 34వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకెళ్ళి అవగాహన కల్పించారు. వార్డుల్లో నెలకొన్న ప్రజాసమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి అధికారులను ఆదేశిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక పథకా లను ప్రవేశపెట్టారన్నారు. ముఖ్యంగా చేనేతల సంక్షేమానికి ఏడాదికి రూ.24వేలు నేతన్ననేస్తం అందజేయడం జరుగుతుందన్నారు. అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకుంటే పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వార్డులో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కౌన్సిలర్లు ఎస్‌వి.రమణ, రామిశెట్టి శివయ్య, ఆర్‌వి.శివారెడ్డి, ఎన్‌వి. రమణ, కమీషనర్ ప్రమీల, నాయకులు శీలం రమేష్, సదాశివరెడ్డి, చంద్ర మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వం విఫలం

మాజీఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్

మదనపల్లె, మే 10 ప్రభాతవార్త :



అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. బుధవారం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు సమీపంలో నిరుపయోగంగా ఉన్న చిప్పిలి నీటి పారిశుద్ధ్యం ట్యాంకు వద్ద మాజీ ఎమ్మెల్యే సెల్ఫీ చాలెంజ్ ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం హాయాంలో రూ.60కోట్లతో నిర్మించిన నీటిశుద్ధి ప్లాంట్లు నిరుపయోగంగా ఉండన్నారు. వీటిని వినియోగంలోకి తెచ్చేందుకు ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకుతో పాటు నీటిశుద్ధి ప్లాంటు నిరుపయో గంగా ఉండడం వల్ల పారిశుద్ధ్య నీటికేంద్రం అధ్వాన్నంగా ఉందన్నారు. ప్రజల దాహార్తికి ఉపయోగపడే ఈ కేంద్రాన్ని సద్విని యోగంచేసుకొని ప్రజలకు మేలు చేయాలని ఎమ్మెల్యేకు సూచించారు. శిధిలావస్థలో ఉన్న నీటిశుద్ధి ప్లాంట్లును వినియోగంలోకి తేవాలన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి నిర్వీర్యంగా ఉందన్నారు. మదనపల్లె శాసనసభ్యులు అభివృద్ధి పనుల గురించి ప్రశ్నించారు.

## గంగమ్మ జాతరలో జనసేన నాయకులు పూజలు

మదనపల్లె, మే 10 ప్రభాతవార్త :



అమ్మచెరువుమిట్ట దోబిఘాట్ వద్ద వెలసిన శ్రీ భోయకొండ గంగమ్మ జాతరలో బుధవారం జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి ఘనంగా పూజలు నిర్వహించారు. రజకసంఘం నాయకులు, ఆలయ నిర్వాహకులు రమణ జనసేన నాయకులకు ఘనస్వాగతం పలికి పూజల్లో తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికి ఉండాలని ఆకాక్షించారు. రజకసంఘం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగాల శివ రామ్, అడప సురేంద్ర, జగదీష్, లక్ష్మీపతి, రజకసంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాలిసెట్ ప్రవేశపరీక్ష

మదనపల్లెక్రైం, మే 10 ప్రభాతవార్త :



మదనపల్లె పట్టణంలోని ఏడు కేంద్రాల్లో బుధవారం పాలిసెట్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జీఎంఆర్ పాల్‌టెక్నికల్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సి పాల్ ఓబులేసు పరీక్షలను పర్యవేక్షించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ హోప్ హైస్కూల్, కేశవరెడ్డి, జ్ఞానోదయ పాఠశాలతో పాటు జ్ఞానాంభిక, సిద్దార్థ, జీఎం ఆర్ పాలిటెక్నిక్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించారు. ఇందులో 2067 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1859మంది హాజరై 208మంది గైర్హాజరు అయ్యారు. పరీక్షా కేంద్రాలను మదనపల్లె ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డితో పాటు సిఐలు మురళీక్రిష్ణ, సత్యనారాయణ పర్యవేక్షణ చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు ఏర్పాటు చేశారు.

## ప్రజలను మరోసారి మభ్యపెట్టే ప్రయత్నమే జగనన్నకు చెబుదాం

మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు మే 10, ప్రభాతవార్త



రాష్ట్రంలో జగనన్నకు చెబుదాం అంటూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి విమర్శించారు బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని రకాలుగా టోల్ ఫ్రీ నెంబర్లు ప్రకటించినా వాటి వల్ల సమస్యల పరిష్కారం కాక పోగా జగనన్నకు చెబుదాం అంటూ మరో టోల్ ఫ్రీ నెంబర్ 1902కు సమస్యలు తెలిపి పరిష్కారం చేసుకోవాలని మరోసారి ప్రజలను ప్రభుత్వం మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఏ రంగంలోనూ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు రాష్ట్రంలో నీటి పారుదల ప్రాజెక్టు ఎక్కడెక్కడే నిలిచి పోయాయన్నారు ప్రొద్దుటూరులో అభి వృద్ధి చేస్తున్నామని తప్ప నిధులు మంజూరు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. స్థానిక శివాలయం సెంటర్లో నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ మూడు అడుగుల కాంక్రీటు ఫుటింగ్ అవసరమా అని ప్రశ్నించారు కేవలం ప్రజలు డబ్బులు ఇరువురియోగం చేయడమే తప్ప మరొకటి కాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన నిధుల ఉండి ఎలాంటి అభివృద్ధి జరగలేదని కేవలం పురపాలక సంఘంలోని నిధులను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు ప్రభుత్వ పాలనలో ముఖ్య మంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు దోచుకోవ డమే తప్ప రాష్ట్ర అభివృద్ధి పట్ట లేదని విమర్శించారు. సమావేశంలో టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు నారాయణరెడ్డి చవడం వెంకట కొండయ్య మాకం అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా 26 ఏళ్లుగా సేవా కార్యక్రమాలు

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు మే 10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజక వర్గంలో గత 26 ఏళ్లుగా రాజకీయాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని అందులో భాగమే పేదల ఆకలి తీర్చడమే రాజన్న భోజనం అనే కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి నాయకులు సురేష్ నాయుడు చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి మధ్యాహ్నం రెండు వేల మందికి అన్నదానం నిర్వహించ బోతున్నామని ప్రకటించిన తక్ష ణమే ఎమ్మెల్యే రాచమల్లు కూడా ప్రకటించారని చెప్పడాన్ని ఆయన తప్పు పట్టారు. గత 26 ఏళ్లుగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎన్నో ప్రజాసేవ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరికి వ్యక్తిగత ఆర్థిక సహాయంతో పాటు గుడులకు దర్గాలకు మసీదులకు చర్చిలకు ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించిన ఘనత రాచమల్లు కుటుంబానికి దక్కిందన్నారు దేనన్నారు. నాడు అన్న క్యాంటీన్లు తొలగించినప్పుడే ఎమ్మెల్యే అన్నదాన కార్య క్రమం ఎందుకు నిర్వహించలేదన్న ప్రశ్నకు బదులిస్తూ నాలుగేళ్ల అనంతరం టిడిపి టికెట్ ఆశిస్తున్నానని అందుకే సేవా కార్యక్రమాలు చేయదలచానన్న సురేష్ నాయుడు మాటల్లో స్వార్థం లేదా అని ప్రశ్నించారు. స్వార్థం లేకపోతే నాలుగేళ్ల క్రితం ఎందుకు ప్రారంభించలేదో స్పష్టం చేయాలన్నారు. ఒకవేళ టిడిపి టికెట్ రాకపోతే అన్న క్యాంటీన్ కొనసాగుతుందా అని ప్రశ్నించారు. కానీ తాను ప్రారంభించబోయే రాజన్న భోజనం జీవితాంతం నిర్వహించాలన్నదే తన లక్ష్యమన్నారు. ఏది ఏమైనా అన్నదాన కార్యక్రమాల వల్ల ప్రజలకు మంచి జరుగుతుందంటే స్వాగతిస్తానన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీ విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు క్రైం, మే 10, ప్రభాతవార్త:



జేఎన్‌టీయూఏ అనంతపురం వారు మే 2023లో బీటెక్ 4వ సంవత్సరం సెకెండ్ సెమిస్టర్ వారికి నిర్వహించిన పరీక్ష ఫలితాలలో సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల సివిల్ విభాగంలో డి.అశ్విని 86 శాతం ఎం.లావణ్య 84, శోభన్‌కుమార్ నాయక్ 83.20, శివహేమంత్‌రెడ్డి 83.20, ఈఈఈలో కె.రామాంజనేయులు 88.25, మహబూబ్‌చాంద్ 86, కె.రాజు 85.75, ఈసీఈ నందు ఓబులమ్మ 87.5, వెంకట స్నేహదీప 86%, వెంకట స్నేహ దీపిక 86, హైమావతి 85.75, సీఎస్‌సీ నందు హిమబిందు 90, సుహాసిని 88.75, జేఎల్ మనీషా 87.5, మెకానికల్ విభాగంలో శివ చైతన్య 87.75, రవిశంకర్ 87.5, తరుణ్‌కుమార్ 86.25శాతం మార్కులు సాధించి కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్నారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, హెచ్‌ఓడీలు అభినందించారు.

## దాల్మియా నూతన సీబీఎస్ఈ స్కూలు ప్రారంభం

జమ్మలమడుగు, మే 10, ప్రభాతవార్త:



దాల్మియా అధినేత పునీత్ దాల్మియా గౌతం దాల్మియా ఆధ్వర్యంలో భారతదేశంలో నడపబడుతున్న దాల్మియా విద్యా మందిర్ పాఠశాలలో మరో డీవీఎం పాఠశాలను కడపలో మొదటి దశలో నర్సరీ నుంచి 5వ తరగతి వరకు సీబీఎస్ఈ విద్య బోధించబడును. పాఠశాలలో అన్ని అధునాతన సౌకర్యాలు, పూర్తి డిజిటల్ తరగతులు, స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు అత్యుత్తమ మైన ఉపాధ్యాయులతో బోధన, ఏడాది వ్యవధిలో 4 ఎకరాలలో విస్తీర్ణం నూతన స్కూలు నిర్మానం భారత్ గౌరవ్ యాత్ర పాఠ్యాంశాలు, సాధారణ పాఠ్యాంశాలతో పాటు విలువలతో కూడిన విద్య అందించడం జరుగుతుందని దాల్మియా సిమెం టు యూనిట్ హెడ్ ముకేష్ సిన్హా సతీమణి మరియు డీవీఎం స్కూలు డీఈవో డా.రోసెట్టా విలియం ఆధ్వర్యంలో డీవీఎం కడప చిన్నకొమెర్లలో ప్రారం భించడం జరిగింది. ఆల్ ఇండియా నేషనల్ మానుపాక్చురర్ హెడ్ అయిన గణేష్ చిరు కుంత్వర్ యాదుహరి దాల్మియా, ఈ నూతన స్కూలు ప్రారంభానికి వారు అభినందనలు తెలిపారు.

## వన్‌టౌన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రంగస్వామి

కడప క్రైం, మే 10, ప్రభాతవార్త:



కడప నగరం వన్‌టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా రంగస్వామి బుధవారం బాధ్యత లు చేపట్టారు. ఈయన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో పని చేస్తూ బదిలీపై కడప వన్‌టౌన్‌కు వచ్చారు. 2009 ఎస్సై బ్యాచ్‌కు చెందిన రంగస్వామి కడప జిల్లాలోని మైలవరం, ప్రొద్దుటూరు, తదితర ప్రాంతాల్లో ఎస్సైగా పని చేస్తూ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న ఇతన్ని అధికారులు వన్‌టౌన్‌కు బదిలీ చేయడంతో ఈ మేరకు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా కడప డీఎస్పీ ఎండీ షరీఫ్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

## గంగమ్మ దేవస్థానం ఆలయ భూములను అప్పగించాలి

లక్కిరెడ్డిపల్లె, మే 10, ప్రభాతవార్త:

అనంతపురం గంగమ్మ తల్లి దేవస్థానం ఆలయ భూములను వెలికి తీసి దేవస్థానానికి కానీ, ఎండోమెంట్‌కు గాని అప్పజెప్పేంత వరకు ధర్నా కొనసాగిస్తామని విశ్వహిందూ పరిషత్ ప్రఖండ్ మండల అధ్యక్షుడు ఆంజనేయరెడ్డి గంగమ్మ ఆలయ భూముల పరిరక్షణ కమిటీ కన్వీనర్ వెంకటరామరాజు, కోకన్వీనర్ ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష బుధవారానికి 9వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు హైకోర్టు న్యాయమూర్తి శ్రీకాంత్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం మొత్తం ఐదు ఎకరాల పైగా ఉన్న స్థలాన్ని అంతా ఆక్ర మించి మూడు ఎకరాలు మాత్రమే ఆలయ ప్రాంగణం ఉందన్నారు. జిల్లా ఉన్నతా ధికారులు పర్యవేక్షణ చేసి అమ్మవారి భూముల స్థలాలను ఆక్రమణ గురి కాకుండా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణ చిరంజీవి రమణ పాల్గొన్నారు.

## గంగమ్మ దేవాలయ వెనక భాగాన గాలి గోపురం

కోనేరు పరులు మొదలు పెట్టేందుకు చర్యలు

లక్కిరెడ్డిపల్లె, మే 10, ప్రభాతవార్త:



అనంతపురం గంగమ్మ దేవాలయం వెనక భాగాన గాలిగోపురం భక్తులకు స్నానం కోసం కోనేరు పనులు మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని రాయచోటి శాసన సభ్యుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో దర్శించుకున్నారు. ఆలయ ఈవో రవీంద్ర రాజు ఎమ్మెల్యేలు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో పూజలు నిర్వహించారు. ఆలయ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆలయానికి వెనక భాగం గాలి గోపురం, పురాతన కోనేరు పనులు చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలో గాలి గోపురం కోనేరు ఇతర పనులు దేవాదాయశాఖ ధర్మాదాయ శాఖ వారితో మాట్లాడి తొందరగా పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సమరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తల రెడ్డయ్య, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, డీలర్ రెడ్డయ్య, సయ్యద్ అమీర్, చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

## సిపిఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు మే 10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గం లోని అనారోగ్యంతో చికిత్స పొందిన ఆరు మం దికి సీఎం సహాయనిధి కింద 5 లక్షల 75 వేల రూపా యలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలి పారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ చాంబర్ లో లబ్దిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం పేదలకు ఎంతో ఉప యోగకరమైందని పేర్కొన్నారు అనా రోగ్యం కారణంగా చికిత్స చేసు కునేందుకు ఆర్థిక భారం మోయలేదు వారికి ఈ పథకం సంజీవని లాంటిదని పేర్కొన్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి వరికూటి ఓబులరెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ధరల పెంపుతో ప్రజల నడ్డి విరుస్తున్న జగన్ ప్రభుత్వం

టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్

ప్రొద్దుటూరు మే 10, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఏడుసార్లు విద్యుత్ చార్జీల ధరలు పెంచి జగన్ ప్రభుత్వం ప్రజలను టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విడుదల చేసిన ప్రకటన లో ప్రజలకు మేలు చేయకపోగా పన్నుల పెంపు విద్యుత్ ధర పెంపు పేరిట ప్రజల నడ్డి విరుస్తోందని దుయ్యబట్టారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యీ నాలుగేళ్ళ కాలంలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడమే కాకుండా విద్యుత్ పంపిణీ సంస్థను నష్టాల బారినుండి కాపాడే ప్రయత్నంలో భాగంగా యూనిట్ ధరల్ని స్వల్పంగా సవరిస్తున్నామన్న నెపంతో రాష్ట్ర ప్రజ లను ట్రూ-అప్ ఛార్జీల పేరిట 3690 కోట్లరూపాయిలు ప్రజల నుండి నుండి ముక్కుపిండి వసూలు దుర్మార్గమన్నారు. ప్రస్తుతం ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేస్ కాస్ట్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో మరోసారి ప్రజలను అగాధంలోకి నెడు తూ జేబులు నింపుకోవడమే కాకుండా ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తామనే హామీ విస్మరించి రకరకాల కారణాలు చూపించి రాష్ట్రంలోని దాదాపు 4 లక్షల దళితుల విద్యుత్ కనెక్షన్లు నిర్దాక్షిణ్యం గా తొలగించిందని విమర్శించారు. కేవలం ఫ్యాన్, బల్బ్, టీవి మాత్రమే కలిగిన కూలీనాలీ చేసుకునే సామాన్యులకు వేలల్లో బిల్ వేస్తూ దుర్మార్గపు పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని ఆయన హెచ్చరించారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో కడప పార్లమెం టరీ టిడిపి వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గోమేధికమ్ సుదర్శన్, కడప పార్లమెంటరీ టిడిపి దేవాంగ సాధికారిక సమితి కన్వీనర్ అంపావతిన సుబ్బు, టిడిప బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సత్యసాయి సుబ్బరాజు లు పాల్గొన్నారు.

## సిసిరోడ్లు, కాలువల నిర్మాణానికి భూమి పూజ

ప్రొద్దుటూరు మే 10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 16వ వార్డు మొడం పల్లి వీధిలో సుమారు 30 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్లు కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ నాగరాజు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటికే 98 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులో భాగంగా 16 వార్డు మోడంపల్లి వీధిలో 30 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్లకు కాలువల నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, మండల అధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, వార్డ్ ఇంచార్జ్ శ్రీని వాసుల రెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయ కులు కసిరెడ్డి మహేష్ రెడ్డి, యువ నాయకులు ద్వార్శల గురునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు యోగా, ఆట, పాట కథలలో శిక్షణ

ప్రొద్దుటూరు మే 10, ప్రభాతవార్త



పౌరగ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు బాల బాలికల గ్రంథాలయం ఆద్వర్యంలో వసంతపేట మున్సిపల్ హై స్కూలు నందు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో భాగంగా బుధవారం విద్యార్థులకు జరాఫీచెస్ కోచ్ లు గంగాధర్ రెడ్డి, అరవింద్, తేజస్ లు జిరాఫీచెస్ ఆట పాటలు కథల శిక్షణ ఇచ్చారు. రచయిత జంకా సుబ్రమణ్యం వేమన, సుమతీ శతక పద్యాలను, వాటి భావాలను విద్యార్థులకు బోధించారు. యోగా టీచర్లు శ్రావణి వెంకట సుబ్బమ్మ యోగా శిక్షణను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథా లయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, కథారచయిత చదువుల బాబు రెహ్మాన్ ఖాన్ శారద విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాణి తిరుమలదేవి డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, మే 10, ప్రభాతవార్త



స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాల లో ఎన్నస్‌ఎస్ యూనిట్ రిప బ్లిక్ వాలెండరీ బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజేషన్ సం యుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ తరునేందు శేఖర్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి , బ్లడ్ బ్యాంక్ చైర్మన్ మల్లి కార్జున రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని, విద్యార్థులు 60 మందికి పైగా రక్తధానము చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడతా ఆపదలో వున్న మనిషిని రక్షించడానికి, రక్తము ఉపయోగ పడుతుందని, కాబట్టి రక్తధానం చేయ్యడం వలన ప్రతి ఒకరు ఆరో గ్యంగా వుంటారని చెప్పారు. కార్యక్రమంలో కలాశాల భవన ఫోరమ్ రిజిస్టర్ వెంకటేశ్వర రెడ్డి , అధ్యాపక, ఆర్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గోకులం నిర్మాణ బిల్లులకు సహకరించండి

– ఏడీ సుమిత్రదేవి

తంబళ్లపల్లె, మే 10, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో 2019లో పాడి రైతులు పశువుల కోసం నిర్మించుకున్న గోకులం నిర్మాణ బిల్లులు చెల్లింపునకు అధికారులు సహకరించాలని పశు సంవర్ధకశాఖ ఏడీ సుమిత్రదేవి కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో జరిపిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీలో అప్పట్లో నిర్మించిన గోకులం షెడ్లు మండలం మొత్తం మీద 29మందికి బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. అందులో రూ.1.80 లక్షలు, రూ.1.60లక్షలు కేటగిరీలు ఉన్నాయని వాటిని సంబంధిత ఆయా సచివాలయ పరిధిలోని పంచాయతీ ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు గుర్తించి లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపు కార్యక్రమం ఎంపీడీవో ఆనంద్‌కుమార్, పశుసంవర్ధకశాఖ మండలం డాక్టర్ సృజనశ్రీ, ఏపీవో రామన్నలు బాధ్యత వహిస్తారని చెప్పారు. ఈ సమీక్షలో మండలంలోని టెక్నికల్ అసిస్టెంట్లు, సచివాలయం సిబ్బంది, పశుసంవర్ధకవాఖ అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీలు పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

– ఈఓపీఆర్డీ జవహర్ బాబు

తంబళ్లపల్లె, మే 10, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని పంచాయతీలు పారిశుద్ధ్యం మెరుగుపై దృష్టి సారించాలని ఈఓపీఆర్డీ జవహర్‌బాబు సూచించారు. బుధవారం ఆయన కొటాల పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ నాయక్‌తో కలిసి పలు పంచాయతీలలో తనిఖీలు చేస్తూ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా పలు చెత్త నిల్వ కేంద్రాలను సందర్శించి అక్కడి గ్రీన్ అంబాసిడర్స్‌తో పలు సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో పారిశుద్ధ్యంతో పాటు మురికి నీటి కాలువల శుభ్రం, తాగునీటి సౌకర్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పచ్చదనం, మారుమూల గ్రామాల్లో ప్రజలకు వైద్య సౌకర్యం ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో సహకరించిన చెత్త ద్వారా ఎరువు తయారీపై పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయతీల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఉపాధి హామీ పనులు రికార్డు స్థాయిలో జరగాలి

– ఏపీడీ నందకుమార్‌రెడ్డి

తంబళ్లపల్లె, మే 10, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం లో ఉపాధి హామీ పనులు ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో జరగాలని ఏపీడీ నందకుమార్‌రెడ్డి సూచించారు. బుధ వారం ఉపాధి సిబ్బందితో ఆయన సమీక్ష జరి పారు. ఈ సందర్భంగా పంచాయతీల వారీగా జరిగిన ఉపాధి హామీ పనులు, కూలీల, పెంపు, జాబ్‌కార్డుల ఏర్పాటు, కూలీల వలసల నివారణపై కూలం కషంగా అడిగి తెలుసుకున్నారు. పలు పంచాయతీలలో ఉపాధి హామీ పనులు ఊపందుకొని ఆశించిన స్థాయిలో పనులు వేగవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ మరింత కష్టపడి వంద శాతం పనులు జరగడానికి కీషి చేయాలన్నారు. అదే విధంగా ఉపాధి పనులు తక్కువ మోతాదులో ఉన్న పంచాయతీల టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లను గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలు వివరిం చాలని రాబోయే రోజుల్లో సమస్య లు పరిష్కరించుకొని రికార్డు స్థాయిలో పనులు జరిగేలా చూడాలని ఆదేశించారు. ఉపాధి కూలీలకు సకాలంలో పనులు చూపిం చడం, వారికి ప్రతి వారం బిల్లులు చెల్లింపులు జరిగేలలా చూడాలని, జాబ్‌కార్డు లు మంజూరుకు సహకరించాలని సూచించారు. ఉపాధి హామీలు జరిగే పనులు భవిష్యత్తులో అందరికీ ఉపయోగ పడేలా ఉండాలని ఇంకుడు గుంతలు, సాగు నీటి వనరుల ఆయకట్టులో కాలువల పునర్నిర్మాణం చేపట్టి భవిష్యత్తులో రైతులకు పరోక్షంగా సహకారం అందించాలని సూచించారు. సమీక్షలో ఏపీవో రామన్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలనలో వైఫల్యం చెందిన వైసిపి ప్రభుత్వం

టిడిపి ఇన్‌చార్జి జి.వి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ప్రొద్దుటూరు మే 10, ప్రభాతవార్త



ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో వైఫల్యం చెందారని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి విమర్శిం చారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని డిసీఎస్సార్ లాడ్జి వెనక ఉన్న కట్టమీద రామకృష్ణారెడ్డి ఇంటి నుండి మైదుకూరు రోడ్డు లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అవినీతి అరాచకం దౌర్జన్యాలతో జగన్ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ఆయన జోష్యం చెప్పారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు రూరల్ మండ ల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, 14వ వార్డు మస్తాన్ గోలే, 9వార్డు కరీముల్లా మేరువ మూర్తి , గోపవరం గౌస్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష, శివ, మహేష్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13న జాతీయ లోక్ అదాలత్

కడప లీగల్, మే 10, ప్రభాతవార్త:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ ఏపీ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 13వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ ఎం.ప్రదీప్‌కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. మరింత సమాచారం కోసం 08562-258622, 244622 నంబర్లను సంప్రదించాలన్నారు.

